భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థులు పోటీకి సిద్ధం

భారత్ ఆదివాసీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు నీలకంఠం

విశాలాంధ్ర-చింతపల్లి : భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థులు పోటీకి సిద్ధమని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆరికె నీలకంఠం అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై గళమెత్తడానికి ఏర్పడిన భారత్ ఆదివాసీ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తుందని, తెదేపా, జనసేన, బిజెపిల కూటమికి,వైకాపాకి ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో ఉన్న 7 గిరిజన నియోజకవర్గాలతో పాటు రెండు పార్లమెంట్ స్థానాలకు పోటీ చేయడానికి పార్టీ నిర్ణయించిందన్నారు, త్వరలో అభ్యర్థులను ప్రకటిస్తామని, అధికార వైకాపా, కూటమిలు దొందూ దొందేనన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో ఆదివాసీల సమస్యలను గాలికొదిలేసిన అధికార బిజెపి, వైకాపాలకు ఓటు వేసి ఆదివాసీలు మరింత నష్టపోవద్దని పిలుపునిచ్చారు. ఆదివాసీల సమస్యలపై నిత్యం పోరాటం చేసే ఆదివాసీ జెఏసి అండదండలతో భారత్ ఆదివాసీ పార్టీ ఎన్నికల బరిలో దిగుతుందని, ఈ పోరాటం ఆదివాసి పార్టీ, ఆదివాసేతర పార్టీలకు మధ్య జరుగుతుందన్నారు. ప్రభుత్వాన్ని నడిపే ఆదివాసేతర పార్టీలు ఆదివాసీల నియోజకవర్గాలలో గెలిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ఖనిజసంపద, సహజ వనరులు దోచుకుని పోవడానికి ప్రయత్నాలు చేస్తాయని, అదే ఆదివాసీ పార్టీ గెలిస్తే ఖనిజ సంపద, సహజ వనరులను కాపాడుకోగలమన్నారు. ఖనిజ సంపద, సహజ వనరులు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే భారత్ ఆదివాసి పార్టీకి ఆదివాసీల అండదండలు అవసరమన్నారు. భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆదివాసీ హక్కులు, చట్టాలు సక్రమంగా అమలు చేయించుకునేందుకు, జీఓ 3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం తీసుకువచ్చేందుకు, బోయవాల్మీకులను, ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చకుండా అడ్డుకోవడంతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు డా.పి.రామక్రిష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెల్లం శేఖర్, ముక్కయ్య, మంగడు, రాష్ట్ర మహిళ నేత డా.సీతారత్నం, కార్యదర్శులు నిమ్మక అన్నరావు, తెల్లం రవిప్రసాద్, సుభక్రిష్ణదొర, అంజిరెడ్డి, అబ్బులుకోయ, కొండగొర్రి ధర్మరావు, కన్నపరాజు తదితరులు పాల్గొన్నారు.

హామీలపై మాట తప్పి మడమ తిప్పిన జగన్

మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : నియోజకవర్గ విలేఖర్లతో మాట్లాడిన మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ జగన్ రెడ్డి పాలన పై మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 85% అమలు చేయకుండ మాట తప్పారు అని అన్నారు సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాల్ని నాశనం చేశారు లివర్, కిడ్నీలు చెడిపోయి 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల మాంగల్యాలు మంట గలిపినందుకు జగన్ పార్టీని ఓడించాలి. కరెంటురేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడు కరెంటు రేట్లు 9 సార్లు పెంచి 64వేల కోట్లు భారం మోపాడు కరెంటు కోతలతో ప్రజల్ని అల్లాడిస్తున్నాడు. స్మార్ట్ మీటర్లు, మోటార్లకు మీటర్ల కొనుగోళ్లలో 15 వేల కోట్లు దోచుకున్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు-మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేశాడు ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ హామీకి విరుద్ధంగా జాబ్ లెస్ క్యాలెండర్. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెరీదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానన్న హామీపై మడమ తిప్పాడు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేశాడు. నిరుద్యోగం పెంచాడు. ఇసుక అక్రమ తరలింపు నివారిస్తాన్న హామీ తలక్రిందులు చేశాడు ఇసుక రేట్లు నాలుగు రెట్లు పెంచి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాది దెబ్బతీశాడు. 125 వృత్తులు, వ్యాపారాల్ని నీరుగార్చాడు. ఇసుక అక్రమల వ్యాపారంలో జగన్ రూ.50 వేల కోట్లు లూటీ చేశాడు. పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పారు చంద్రన్న పాలనలో రూ.76 ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లను జగన్ రెడ్డి రూ.110 లకు పెంచారు. దేశంలో ఏపీ నెం.1 స్థానంలో ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు.జగన్ పదిచ్చి వంద దోచుకొంటున్నాడు. డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలిస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నాడు. 25 లక్షల ఇళ్ళ నిర్మాణంపై మాట తప్పాడు అగ్గిపెట్టి ఇంటి నిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాలు చేశాడు. టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చాడు. ఎన్ని లక్షలైనా అందర్ని చదివిస్తానన్న హామీపై మాట తప్పాడు చంద్రన్న 16 లక్షల మందకి ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి 9 లక్షల మందికి కుదించాడు. అంగన్ వాడీలకు తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ ఇస్తా హామీపై మాట తప్పాడు. రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500లకే కుదించాడు. కౌలు రైతులందరికీ వడ్డీ లేకుండే రుణాలిస్తామన్న హామీపై మాట తప్పాడు. లీటరు పాలకు రూ.4 సబ్సిడీ ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పాడు. పోలవరం నిర్వాశితులకు రూ.19 లక్షలు ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. వాషింగ్టన్ లాంటి రాజధాని నిర్మిస్తానన్న హామీపై మాట తప్పాడు.కాంట్రాక్టు ఉద్యోగులందర్ని రెగ్యులరైజ్ చేస్తానన్న హామీపై మాట తప్పాడు. ఉద్యోగులకు సకాలంలో డీఏ ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. సి.పి.ఎస్ రద్దుపై మాట తప్పాడు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. అన్న క్యాంటీన్లు కొనసాగిస్తామన్న హామీపై మాట తప్పాడు. ఇమాం, మౌజంలకు నెలకు రూ.15 వేలు ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. పాస్టర్లకు ఇళ్ళు కట్టిస్తామన్న హామీ పై మాట తప్పాడు. ప్రతి ఐటీడీఏ పరిదిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తానన్న హామీపై మాట తప్పాడు. అసైన్డ్ భూముల్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చి దానికి విరుద్ధంగా 14 లక్షల ఎకరాలు కబ్జా చేశారు. పండుగలకు బస్ ఛార్జీలు తగ్గిస్తామన్న హామీకి విరుద్ధంగా మూడు సార్లు పెంచారు. అద్భుతమైన రోడ్లు వేయిస్తానన్న హామీపై మాట తప్పి మడమతిప్పాడు. ఇలా 85% హామీలు అమలు చేయలేదు. 99% చేశానని అబద్ధాలు చెబుతున్నారు.100 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ అన్న క్యాంటిన్లు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, విదేశీ విద్య, చంద్రన్న భీమా, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, ఆదరణ లాంటి 100 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి.ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్ర చందనం జగన్ ముఠా దోపిడీ రూ.8 లక్షల కోట్లు అని అన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

- హిల్ టాప్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎటువంటి తాగు నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.విజయసునీత ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ డబ్ల్యుఎస్, మరియు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన కన్వర్జెన్సి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అన్ని తాగు నీటి వనరులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యలు ఎదురైతే వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో జరుగుచున్న ఎన్ హెచ్ పనుల వల్ల అనేక ప్రాంతాలలో పైపు లైన్లు దెబ్బతిని నీటి సరఫరాకు కలుగుతున్న ఆటంకాలను వెంటనే సరిచేయాలన్నారు. ముఖ్యంగా రంపచోడవరం నుండి గంగవరం వెళ్ళే రహదారిలో పైప్ లైన్లు దెబ్బ తిన్నందున చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పాడేరు లో ఒక కిలోమీటర్ మేర పైప్ లైన్ దెబ్బతిన్న దానిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న 98,639 చేతి పంపులలో 228 పని చేయటం లేదని, వాటిని ఈనెల 31వ తేదీ లోగా పరిష్కరించి ఆయా గ్రామాలకు మంచి నీరు అందించాలని ఆదేశించారు. 29 మోటార్లలో 16 మరమ్మతులకు గురైనందున వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, అవసరమైతే స్టాండ్ బై మోటార్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోలార్ పంప్ సెట్ల నిర్వహణ నిరంతరం కొనసాగాలని జిల్లా పంచాయతి, డివిజినల్ పంచాయతి అధికారులను, వెంటనే మరమ్ముత్తులు చేయించాలని సంభందిత ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సమస్యలు రాకుండా చూడాలన్నారు. హిల్ టాప్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆదేశించారు. జిల్లా ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో పలు శాఖలకు చెందిన పాల్గొన్నారు.

టెండర్లపై విచారణ జరపాలి

విశాలాంధ్ర-సీలేరు : కులాల ముసుగులో ఏపి జెన్‌కో సీలేరు, ఓ అండ్ ఎం డివిజన్ పనులు టెండర్లపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌పై విచారణ జరపాలని ఏపీ జెన్‌కో కాంట్రాక్టర్ టి.నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. 2022 సంవత్సరం నుండి జరిగిన టెండర్లపై విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలన్నారు. సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వచ్చిన తర్వాత ఏపి సామాజిక వర్గానికి ఎన్ని పనులు ఇచ్చారని,, ఎన్ని డిడిలు వచ్చాయో ఎన్ని లెస్‌లకు వెళ్లాయో, అదే విధంగా రిజర్వేషన్ ముసుగులో టెండర్లు పెట్టడం ఏమిటి తక్కువ ధరకు ఎవరు కోడ్ చేస్తే వారికి పనులు ఇవ్వాలని, అలా చేయడం వలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. అటువంటిది కులాల ముసుగులో టెండర్లు నిర్వహిస్తున్నారన్నారు. దీనిపై లోతైన విచారణ జరపాలన్నారు.

అగ్నికి ఆహుతైన కాఫీ తోటలు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ చెరపల్లి గ్రామానికి చెందిన కాఫీ తోటలు మంగళవారం అగ్నికి ఆహుతయ్యాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని ఆకతాయిలు నిప్పు పెట్టడంతో ఎండిన ఆకులు రాజుకుని కాఫీ తోటలు అగ్ని కీలాలలో చిక్కుకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటీన కాఫీ తోట చెంతకు చేరి చెలరేగుతున్న మంటలను అదుపు చేశారు. అప్పటికే కాఫీ తోట కొంతమేర ఆహుతైంది. వేసవికాలం కావడం, అందునా ఆకులు రాలుతున్న సమయంలో ఆకతాయిలు చేసే ఇటువంటి చిలిపి చేష్టల వలన మన్య ప్రాంతంలో వాణిజ్యపరంగా ఉన్న కాఫీ తోటలు అగ్నికి ఆహుతై పోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తున్న విషయం. ఈకాఫీ తోటలు ఏపీఎఫ్‌డిసికి చెందినప్పటికీ ఆ ప్రాంత గిరిజనులకు ఉపాధి పరంగా ఆదుకునేవి. ఆకతాయిలు చేసే ఇటువంటి చర్యలు పునరావృత కాకుండా చూడాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

పాడేరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిత్వం తెదేపాదే?

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా, జనసేన, బిజెపి కూటమిలో భాగంగా పాడేరు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిత్వం తెలుగుదేశం పార్టీకే కేటాయించనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం చింతపల్లి వచ్చిన ఆయన పార్టీ నాయకులు గొల్లోరి మంగు, రీమల పొలు, చిందాడ అప్పారావులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కూటమిగా ఏర్పాటైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పాడేరు నియోజకవర్గ స్థానాన్ని బిజెపికి కేటాయించినప్పటికీ నియోజకవర్గంలో ఆపార్టీకి బలం లేకపోవడంతో ఆపార్టీల అధినాయకులు ఆలోచన చేసి నియోజకవర్గంలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాన్ని కేటాయించాలని ఆలోచన చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా చర్చలు సఫలీకృతం అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. చర్చలు సఫలమై నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అభ్యర్థిత్వం దాదాపు ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి, రెండవ, మూడవ జాబితాలలో పాడేరు నియోజకవర్గ అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో గందరగోళానికి గురైన పార్టీ శ్రేణులు అభద్రతాభావానికి గురి కావద్దని, ఖచ్చితంగా చర్చలు సఫలమై పాడేరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి అభ్యర్థిత్వం ఖరారు అవుతుందని, అదే క్రమంలో విజయం కూడా సాధించి తీరుతామని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-రంపచోడవరం : ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి రంపచోడవరం అడిషనల్ ఎస్ పి జగదీశ్ హడ హళ్లి అన్నారు. మంగళవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్‌తో కలసి రంపచోడవరం డివిజన్ పరిధిలో గల ఏడు మండలాల లో గల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు నిమిత్తం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రచారం, సభలు మరియు ఇతర కార్యక్రమాల నిమిత్తం తగు పద్ధతిలో పర్మిషన్ కు అప్లై చేసి అనుమతి తీసుకోవాలి అని అదే విధంగా ఎన్నికల ప్రచారం, సభలు మరియు ఇతర కార్యక్రమాల నిమిత్తం అనుమతి తీసుకున్న తరువాత పాటించవలసిన విధి విధానాలు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయటం జరిగింది.

చింతూరులో సంతపాట

భారీ నష్టంలో ఉన్నందున గడువు పెంచాలని జిల్లా కలెక్టర్ విన్నపం చేసిన సంత సభ్యులు

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కలెక్టర్ కార్యలయం నందు చింతూరు సంత సభ్యులు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, మరియు రాములమ్మ లు చింతూరు సంత పాట లో నష్ట పోయినందున, గోదావరి వరధల మినహాయింపు ఇవ్వలేదని, దళారుల వల్ల భారీ నష్టం చేకూరిందని సంత పాట ను ఎలక్షన్ కోడ్ ఉన్నందున గడువును పెంచి మరో అవకాశం ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే సదరు వినతిని గౌరవ చింతూరు ఐ టి డిఎ పి ఓ కి రిఫర్ చేశారు. అనంతరం ఆదివాసీ మహిళా సంఘానికి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సంత సభ్యులు సోడే సత్యవతి, బాయమ్మ కాంతమ్మ, రాములమ్మ లు, ఆదివాసీ నాయకులు బాడిశ బిక్షం దొర, తుర్రం సుబ్బయ్య, సరియం బుచ్చయ్య, కరక శ్రీను, చూటూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్ : రానున్న మూడునెలలలో మంచినీటి సరఫరాకు కావలసిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల ఇంజనీరింగు అధికారులతో మంచినీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలకు మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మంచినీటి పథకాలు, సోలార్ నీటి సరఫరా పథకాలు, బోరుబావులకు అవసరమైన వాటికి రిపేర్లు చేయించాలని తెలిపారు. రిపేరు పనులను మార్చి 31 నాటికి పూర్తిచేయాలని తెలిపారు. రానున్న మూడు నెలలు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని, దానిని అదిగమించుటకు కలెక్షను బావులు వద్ద రీచార్జి చేయుటకు నీటి నిలువకట్టడాలు సరిగా ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి శాంపిల్స్ తీసుకోవాలని, నీటి నాణ్యతను పరీక్షించాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మండల గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లు నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. గ్రామ పంచాయతీలలో మంచినీటి పథకాలు నిర్వహణకు 15వ ఆర్థిక సంఘనిధులు వినియోగించు కోవాలన్నారు. ప్రజలు ఎక్కువగా భూగర్భ జలాలపై ఆధారపడుతున్నారని, భూగర్భ జలాలను విపరీతంగా వాడుతున్నారని, భవిష్యత్తులో భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉందని, కావున భూగర్భ జలమట్టాలు పెరుగుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు పెంచుటకు కాంటూరు కందకాలు, వాటర్ షెడ్ వంటి పథకాలు సరేగా ద్వారా చేపట్టాలని తెలిపారు. బెంగుళూరు, చెన్నై వంటి నరరాలు ప్రస్తుతం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని, అక్కడ నీటిని వృదాచేస్తే అధికారులు అపరాదరుసుం విధిస్తున్నారని, అంటువంటి పరిస్థితి భవిష్యత్తులో గ్రామీణప్రాంతాలలో కూడా ఏర్పడే అవకాశం ఉందని, కావున భూగర్భ జలాలు పెంపునకు చర్యలు చేపట్టడం, నీటి పొదుపును పాటించడం ద్వారా భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.నియోజకవర్గ ప్రత్యేకాధికారులు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు సి.విష్ణుచరణ్, కల్పనాకుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, సి.వి.రమణ నియోజకవర్గస్థాయిలో మంచినీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సమావేశంలో డుమా పి.డి. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాల కోసం 55 మంది చిన్నారుల ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం : సమగ్ర శిక్ష అభియాన్ పార్వతీ పురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటుచేసిన ఉచిత ఉపకరణాల నిర్ధారణ వైద్య శిబిరానికి నియోజకవర్గంలోని కురుపాం, జియ్యమ్మవలస, గుమ మండలాల నుంచి 75మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరు కాగా 55మందిని ఉచిత ఉపకరణాలు మంజూరు కోసం ఎంపిక చేసినట్లు ఎంఇఓ 2 రాధాకృష్ణ తెలిపారు.. వైద్య శిబిరానికి హాజరైన చిన్నారులకు డాక్టర్ ఆశ (ఈఎన్టీ నిపుణులు) ఫిజియోథెరపిస్ట్ వైద్య పరీక్షలు నిర్వహించారు.అందులో 20మంది ఆర్థోపెడిక్‌కి సంబంధించిన ఇబ్బందులు ఉన్న వారు కాగా మిగిలిన 35మంది చెవి, ముక్కు, గొంతు, కంటి లోపాలు కలిగి నా వారిగా గుర్తించారు. వీరికి ప్రభుత్వం ఉచితంగా అవసరమైన ఉపకరణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ఐ.ఈ కోఆర్డినేటర్ పి.భానుమూర్తి, ఐఈఆర్పిలు ఎం.గౌరీ, ఎన్.శ్రీదేవి, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం ఐఈఆర్పిలు, సిజివిలు, సిడబ్ల్యుఎస్ఎన్‌లు, పాల్గొన్నారు.

విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

జిసిసి డిఎం మహేంద్ర కుమార్

విశాలాంధ్ర : సాలూరు రూరల్: గిరిజన సహకార సంస్థ లో పనిచేసే ఉద్యోగులు విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా సక్రమంగా విధులు నిర్వర్తించాలని జిసిసి డిఎం మహేంద్రకుమార్ ఆదేశించారు.మంగళవారం స్థానిక జిసిసి కార్యాలయం లో 5 మండలాల సిబ్బంది తో బ్రాంచి స్థాయి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిసిసి డిపోలలో విధిగా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఎండియు ఆపరేటర్ల ద్వారా రేషన్ సరుకులు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.బ్రాంచి పరధిలో ఉన్న అటవీ,వ్యవసాయ ఉత్పత్తులు,డిఆర్సీ అమ్మకాలు,వసతి గృహాలు,ఆర్ఎమ్‌డీ రిటైల్ మార్కెటింగ్, లోన్స్,రికవరీ తదితర అంశాలపై బ్రాంచి మేనేజర్ రామారావుని అడిగి తెలుసుకున్నారు.బ్రాంచి పరిధిలో అన్ని విభాగాలలో 8.12 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా ఇప్పటివరకు7.16 కోట్ల రూపాయలు సాధించారన్నారు.డివిజన్ పరిధిలో 60 కోట్ల రూపాయలు మేరకు లక్ష్యాలు సాధించామన్నారు. అటవీ ఉత్పత్తుల ధరల పట్టికను గిరిజనులు తెలుసుకునేలా ఏర్పాటు చేయాలన్నారు.రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్రికెట్ లీగ్‌లో పార్వతీపురం డాక్టర్ ప్రతిభ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: గత మూడు రోజులుగా విశాఖపట్నంలో జరిగిన ఫిజియోథెరపిస్ట్ క్రికెట్ లీగ్ లో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 50 మంది ఫిజియోథెరపీస్టు డాక్టర్లు 5 టీంలుగా 15 మ్యాచ్ లు ఆడిన లీగ్ పోటీలలో ఆడి బ్లాక్ పే%శీ%థర్స్ టీం విజయం సాధించి కప్పు ను స్వంతం చేసు కున్నారు. ఈ లీగ్ పోటీలు లో పార్వతీపురం నకు చెందిన డాక్టర్ జీరు ఉమా కా%శీ%త్ రెడ్డి ప్రతిభ కనపరచి మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ఉత్తమ బౌలర్ అవార్డు అందుకున్నారు. ఇతను బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రతిభ ను చూపించి జట్టు కప్పు సాధించడం లో ప్రత్యేకంగా గుర్తింపు పొందారు.డా ఉమాకాంత్ రెడ్డి గతంలో జరిగిన అనేక లీగ్ మ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనపరచి అనేక మంది ప్రశంసలు అందుకున్నారు. ఈ క్రికెట్ లీగ్‌కి కార్పొరేట్ ఆసుపత్రులు సహాయ సహకారాలు అందించారు.

పిఓలకు ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోనిపిఓలుగా నియమించబడిన వారికి మంగళవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్/ వి వి ప్యాట్ వినియోగంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఎన్నికలలో పాటించాల్సిన నియమాలు గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఈశ్వరరావు,మండల విద్యా శాఖఅధికారులు సూరిదేముడు, సామల సింహాచలం,వెంకటరమణ, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, డిప్యూటీ తహశీల్దార్ పప్పల చిట్టెమ్మ, మాస్టర్ ట్రైనీలు పెంట రామక్రిష్ణ, సంతోష్ కుమార్, పీఓలుగా నియమించబడిన అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెక్కింపు కేంద్రాన్ని జేసీ సందర్శన

విశాలాంధ్ర-గరుగుబిల్లి : మండల పరిధిలోని ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంను జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక మంగళ వారం సందర్శించారు. లెక్కింపు కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాలుగు నియోజక వర్గాల లెక్కింపు, పార్లమెంటరీ నియోజకవర్గ లెక్కింపు ఉంటాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు, బందోబస్తు, సీసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠాపురంలో సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర-కురుపాం : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాలన లో ప్రజలు సుభిక్షంగా ఉంటారని కూటమి ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి ఇంటింటి ప్రచారం లో అన్నారు.మంగళవారం మండలం, లోని నీలకంఠాపురం పంచాయితీ గ్రామాలలో టీడీపి జనసేన బీజేపీ ఉమ్మడి అబ్యర్థి తోయక జగదీశ్వరి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు జరిగే మేలు ప్రతి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. కురుపాం మండల పార్టీ కన్వీనర్ కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, మీడియా కోఆర్డినేటర్ సుకేష్, మాజీ సర్పంచ్ వేంపటాపు భారతి, మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ రంజిత్ కుమార్ నాయకో, శంకర్, ప్రదీప్, లోవరాజు మరియు టిడిపి, జనసేన పార్టి నాయకులు కార్యకర్తలు, గ్రామ పంచాయితీ పెద్దలు, పాల్గొన్నారు.

టీడీపీ గెలిచిన వెంటనే అందరికీ అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు

పొలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ, జనసేన, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో పొలిట్ బ్యూరో సభ్యులు, టీడీపీ, జనసేన, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మక్కువ మండలం సన్యాసరాజపురం (మరిపివలస) పంచాయితీ పెద్దబంటు మక్కువ, పుల్లేరువలస, చెముదు పంచాయితీలో పాలికవలస, బురదగడ్డవలస, లింగదవలస గిరిజన గ్రామాల్లో జరిగే "బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో చెముదు గ్రామం నుంచి 50 కుటుంబాలు గొర్లె శ్రీరామ్, లక్షపాత్రుని త్రినాధ, పనస భాస్కరరావు,కారణం సోమినాయుడు, చింతల ఈశ్వరరావు తదితరులు పార్టీలో చేరారు. వారికి సంధ్యారాణి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువత వచ్చి పూలవర్షం కురిపించి, హారతులతో ఘనస్వాగతం పలికారు. యువత మాట్లాడుతూ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవటం లేదని, రోడ్లు, మంచినీటి సౌకర్యం, ఉపాధి, కల్పిస్తామని, చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండ మోసం చేస్తున్నారని తెలిపారు. కొంతమంది మహిళలు, వృద్ధులు వచ్చి ఈ వేసవి కాలంలో నీటికొరత చాలా ఎక్కువగా ఉంటుందని, చాలా ఇబ్బంది పడుతున్నామని, మాకు అమ్మవడి రాలేదని, గొర్రెల లోన్లు, పింఛన్లు లేవని, గర్భిణీ స్త్రీలకు వైటీసీ ద్వారా మెరుగైన వైద్యం , పౌష్టికాహారం అందించి తల్లి, బిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించేవారని టీడీపీ ప్రభుత్వంలో చాలా పథకాలు గిరిగోరు ముద్దలు, సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీలేని రుణాలు మొదలగునవి ఇచ్చేవారని ఇప్పుడు అలాంటివి ఏమీ రావటం లేదని వారు తెలిపారు.

పొలిట్ బ్యూరో సభ్యులు, గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలకు చంద్ర బాబు నాయుదు గారు అందించబోయే సూపర్ సిక్స్ పతకాలను ప్రజలకు వివరిస్తూ,ఈ ఐదేళ్ళ జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో జరిగిన అరాచకాలను,ఆకృత్యాలకు సవివిరంగా వివరించడం జరిగినది.గత తెలుగు దేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ప్రజలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అందించిన దాదాపు 86 పథకాలను ఈ జగన్ రెడ్డి రద్దు చేసి ప్రజలను అన్యాయం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆమె చెప్పడం జరిగినది.తెలుగు దేశం పార్టీ అందించిన రైతులకు పూర్తి స్థాయి సబ్సిడీ పై అందించి వ్యవసాయ పరికరాలు కానివ్వండి,చనిపోయిన కుటుంబాలకు చంద్ర బాబు నాయుడు గారి ప్రభుత్వం అందించిన చంద్రన్న భరోసా 2,00,000 రూపాయలు,మరియు 5,00,000 రూపాయలు ఈ ప్రభుత్వ హయాంలో తొలగించి రాష్ట్ర ప్రజలను అన్యాయం చేసిన ముఖ్య మంత్రి ఈ జగన్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆమె విమర్శించడం జరిగినది. అంతే కాకుండా హరిజనులు,బి.సి.లకు బ్యాంకుల ద్వారా కార్పొరేషన్ రుణాలు ఇచ్చిన ఘనత చంద్ర బాబు నాయుడు గారిదైతే,కార్పొరేషన్ రుణాలు లేకుండా చేసి అన్ని రకాల వర్గాలను,ప్రజలను ఆన్యాయ0 చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాల్సిన అవసరం వుందని ఈ ప్రభుత్వం వచ్చాక ఈ ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదని ఆమె చెప్పడం జరిగినది.రాబోవు శాసన సభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను చంద్ర బాబు నాయుడు గారు మీముందుకు పంపించడం జరిగింది.మీ మక్కువ మండల ఆడపడుచుగా నన్ను ఆశీర్వ దించమని మిమ్మల్ని ప్రాదేయపడుచున్నాను.ఒక్క అవకాశం ఇచ్చి, పార్టీల అతీతంగా సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి,నాకు అత్యధిక మెజారిటీ అందించవలసినదిగా గ్రామం ప్రజలను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు, బొంగు వాసుదేవరావు, గొంగాడ భూషణ్ ,చింతల తవిటినాయుడు, ఆయా గ్రామాల నాయకులు కందుల గంగరాజు, అల్లు లచ్చయ్య, పల్లేరు శ్రీను, జనసేన నాయకులు రమేష్, బుడిసెట్టి గౌరీ, మిండి సింహాచలం, పట్నాన మల్లేశ్వరరావు, అక్యాన తిరుపతి, గౌరీ నాయుడు, పెంట సత్యం గొర్ల కేశవరావు పాల్గొన్నారు.

తండ్రి మరణం... తప్పని పరీక్ష

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హై స్కూలులో పుట్టెడు దుఖంతో ఓ విద్యార్థి మంగళవారం పరీక్షకు హాజరైయ్యారు,వివరాల్లోకి వెళితే రాజవొమ్మంగి మండలం తాటికొండ గ్రామానికి పరిశిక బాలరాజు మంగళవారం ఉదయం తమ సొంత జీడిమామిడి తోటలో గుండెపోటుతో మరణించాడు,బాలరాజు చిన్న కొడుకు చరణ్ ప్రస్తుతం రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హైస్కూలు లో 10వ తరగతి పరీక్షలు రాస్తున్నాడు,కానీ మంగళవారం తనను అల్లారు ముద్దుగా పెంచిన తండ్రి ఇక లేడని తెలిసిన పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని పరీక్షకు హాజరయ్యాడు, విషయం తెలిసుకున్న తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు చరణ్‌కు సానుభూతిని తెలియ జేశారు. ఇటువంటి పరిస్థితి ఎవరికి రాకూడదంటూ వాపోయారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూ.చ. తప్పకుండా పాటించాలి

- అనుమతుల కోసం సువిధలో 48 గంటల ముందుగా దరఖాస్తు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర,పార్వతీపురం/బెలగాం : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో తూచ తప్పకుండా పాటించాలని,ఎన్నికల అనుమతులకు సువిధ ఆన్లైన్ యాప్లో కనీసం 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లాఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ శోభికతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి అంశానికి సంబంధించి అనుమతులు విధిగా పొందాలన్నారు. అనుమతులను ఆన్లైన్ సువిధ యాప్ ద్వారా తీసుకోవాలని, ఇందుకు కనీసం 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకుంటేనే అనుమతులు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. 48 గంటల కంటే తక్కువ సమయంలో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు లభించవని చెప్పారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించుటకు అన్ని చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

ఇదిలా ఉండగా జిల్లాలో ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు 161 ఫిర్యాదులు అందాయని, వాటిలో 20 సివిజిన్ సంబంధించిన ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నంబరుకు అందినవి 15, మీడియా ద్వారా అందినవి 39, వివిధ అంశాలకు సంబంధించి ఎన్నికల పిర్యాదు పోర్టల్ లో 71 పిర్యాదులు, ఇతర పిర్యాదులు 16 ఉన్నాయని వివరించారు. సి విజిల్ పిర్యాధులలో 12 ఫిర్యాదులు ఎన్నికలకు సంబంధించినవి కావని చెప్పారు. సి.విజిల్ లో వచ్చిన ఫిర్యాదులను సరాసరి 38 నిమిషాల 42 సెకండ్లలో పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. మీడియా ద్వారా అందిన ఒక పిర్యాదు విచారణలో ఉందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రవర్తనాన్ని హిమావళి ఉల్లంఘన క్రింద ఒక ఎఫ్ఐఆర్ నమోదయిందని అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో భాగంగా జిల్లాలో ప్రభుత్వ స్థలాల్లో గల 15,560 వివిధ బ్యానర్లు, పోస్టర్లు తదితర సామగ్రిని తొలగించడం జరిగిందని, ప్రైవేటు ప్రదేశాల్లో 8601 సామాగ్రిని తొలగించామని చెప్పారు. ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా పనిచేసిన 13 మంది వాలంటీర్లను, ఒక కాంట్రాక్టు ఉద్యోగిని, ఒక రెగ్యులర్ ఉపాధ్యాయుడిపైన చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో 7134 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని దీనివల్ల విలువ రూ .28.84 లక్షలుగా ఉందని చెప్పారు. పార్వతీపురం, కొమరాడ పోలీసులు ఒడిస్సా పోలీసులతో కలిసి సంయుక్త దాడులు నిర్వహించారని అందులో పులిసిన బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారని ఆయన వెల్లడించారు.

జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో : ములిగూడ, బత్తిలి, భామిని, పి కోనవలస, కోనేరు కూడళ్ళ లో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని కలెక్టర్ చెప్పారు. ఇవి ఇప్పటికే పనిచేస్తున్నాయని, వీటన్నిటిలో వెబ్ కాస్టింగ్ను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. మరో ఐదు చెక్ పోస్టులు - గునుపూర్, పద్మాపూర్, దండిగాం, ఆర్ కె బట్టివలస, అదారు వద్ద ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు : జిల్లాలో పరిస్థితులన్నిటినీ గమనిస్తున్నామని, అవసరాలకు అనుగుణంగా 144 సెక్షన్ ను విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో కంట్రోల్ రూం (సహాయక కేంద్రం) ఫోన్ నంబర్లు : 08963-796126, 08963-293046,

సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ కార్యాలయం 8977519101 ఏర్పాటు చేశామని ప్రజలు వినియోగించు కోవాలని చెప్పారు.

ముద్రణ కర్తలు వివరాలు ప్రచురించాలి : కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లు తదితర సామాగ్రిని ముద్రించే వారు విధిగా వారి చిరునామా, ముద్రించిన ప్రతులు సంఖ్య ప్రచురించాలని ఆయన చెప్పారు.

కోటియా గ్రామాల్లో చారిత్రక సాంప్రదాయాన్ని పాటిస్తాం : కోటియా గ్రామాల్లో చారిత్రకంగా వస్తున్న సాంప్రదాయాన్ని పాటించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. సరిహద్దు జిల్లాలైన రాయగడ, కోరాపుట్ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్ లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశామని, అందులో అన్ని విషయాలు చర్చించి పరస్పర సహకారం అందించుకోవడంలో అంగీకారం జరిగిందని అన్నారు. ఇరువైపులా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు జరుగుతుందని, ఆ ప్రాంత ప్రజలు తమ ఇచ్చానుసారం ఎక్కడైనా ఓటు వేయవచ్చని చెప్పారు. ఇందుకు రెండు జిల్లాల యంత్రాంగం ఎటువంటి అడ్డంకులు సృష్టించడం గాని, ఆటంకాలు కల్పించడం కానీ జరగదని అంగీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చారిత్రక సాంప్రదాయంగా వస్తుందని, దానిని పాటిస్తామని అన్నారు.

85 సంవత్సరాలు దాటిన వారికి దరఖాస్తు ద్వారా ఓటు : 85 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి, దివ్యాంగులకు బిఎల్ఓ ద్వారా దరఖాస్తు అందించడం జరుగుతుందని తద్వారా ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు నిర్వర్తించుటకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు.

షెడ్యూలు ప్రకటించిన తరువాత నుండే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు : ప్రవర్తనా నియమావళి అమలుకు ముందు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు, నిర్మాణ శిలా ఫలకాలు తదితర అంశాలలో ఉన్న ఫోటోలకు, పేర్లకు సంబంధించి ఎటువంటి జోక్యం అవసరం లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి స్పష్టంగా తెలియజేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తరువాత నుండే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు జరుగుతుందని అన్నారు. షెడ్యూలు ప్రకటించిన తేదీకి ముందు ఉన్న భవనాల రంగులు, శిలాఫలకాలు తదితర వాటిపై ఉన్న ముఖ్యమంత్రులు, మంత్రులు, ఫోటోలు పేర్లపై ఎటువంటి జోక్యం అవసరం లేదని ఎన్నికల నిబంధనలు స్పష్టంగా పేర్కొన్నాయని వివరించారు.

ఏప్రిల్ 18న నోటిఫికేషన్ : ఎన్నికల నోటీకేషన్ ఏప్రిల్ 18న విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని ఆయన తెలిపారు. 29 వరకు ఉపసంహరణలు ఉంటాయని, మే 13న పోలింగ్, జూన్ 4న లెక్కింపు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 48 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 36 ఎస్ ఎస్ టి బృందాలు, 16 వి ఎస్ టి బృందాలు ఉంటాయని చెప్పారు. నియోజక వర్గం స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, పాలకొండ, కురుపాం, పార్వతీపురం లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ, సాలురులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాలుగు నియోజక వర్గాల లెక్కింపు కేంద్రం పార్వతీపురం ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. అరకు పార్లమెంటు రిటర్నింగ్ అధికారిగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ను నియమించారని చెప్పారు. అరకు పార్లమెంటు లెక్కింపు ఆయా నియోజక వర్గాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లో జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 144 సెక్టార్ లు, 151 రూట్ లు ఏర్పాటు చేశామని, ఇవిఎం లు సరిపడినన్ని ఉన్నాయని, ఏప్రిల్ 12న మొదటి రాండమైజేషన్, మే 1న రెండవ రాండమైజేషన్ జరుగుతుందన్నారు.

పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత ఎన్నికలకు భద్రతపరమైనటువంటి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే జిల్లాకు మూడు కంపెనీల సిఆర్పిఎఫ్ దళాలువచ్చాయని, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రతిరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రెండు సమీకృత చెక్పోస్టులుగా పనిచేస్తున్నాయని అదనంగా మరో మూడు చెక్పోస్టులను సమీకృత చెక్పోస్టులుగా మార్చాలని చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించి ప్రశాంతంగా, సజావుగా జరుగుటకు సహకరించాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవనాయుదులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థపై టీడీపీ అనుచిత వ్యాఖ్యలు తగవు

- ప్రతిపక్ష నేతలు తీరు మార్చుకోవాలి
- ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సౌకర్యార్థం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థపై తెలుగుదేశం పార్టీ నాయకులు వాలంటీర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఇప్పటికైనా టిడిపి నేతలు వారి తీరు మార్చుకోవాలని స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో పత్రిక ముఖంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను చూస్తే చంద్రబాబుతో పాటు తెలుగుదేశం పార్టీ నేతల గుండెల్లో రైళ్ల పరుగెడతాయని కాబట్టే వాలంటీర్లపై చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నేతలతో పాటు దత్తపుత్రుడి నోట్లో నుంచి కించపరిచే మాటలు మాట్లాడుతున్నారన్నారు. మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని, వాలంటీర్ల దెబ్బకు ప్రజలు గెద్ద కాళ్ల కింద కోడిపిల్లల్లా అల్లాడిపోతున్నారంటారు. తనకు అధికారం ఇస్తే వాలంటీర్ల వ్యవస్థ నడుం విరగ్గొడతాను అని అంటున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల కథ తేలుస్తాం అని బెదిరింపులకు దిగుతున్నారు. విపక్షాలకు వాళ్ల జేబులు నిండడం లేదు కాబట్టే వారి కడుపులు మండుతున్నాయన్నారు. వాలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చుతూ అత్యంత అవమానకరంగా మాట్లాడుతూవాలంటీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయడం తగదన్నారు.వాలంటీర్లు రూ.5వేల రూపాయిల గౌరవ వేతనంతో సమాజంలో నిస్వార్ధంగా సేవ చేస్తున్నారనికోవిడ్ మహమ్మారి టైంలో ఆ రోజు తెలుగుదేశం పార్టీ నేతలు వాళ్ల హాయిగా నిద్రపోతూ ఇళ్లకే పరిమితమైతేఇదే వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ సేవలందించే విషయాన్ని గుర్తు లేదా అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో జన్మభూమి కమిటీలకు విరుద్ధంగాకులం, మతం, ప్రాంతం చివరకు ఏ పార్టీ అన్న విషయం కూడా చూడకుండారాష్ట్ర వ్యాప్తంగా నిజాయితీ, చిత్తశుద్ధితో పనిచేస్తున్న వాలంటీర్లను చూసి తెలుగుదేశం పార్టీ నేతలకు కంటగింపుగా ఉందని అందుకే పదే, పదే వాలంటీర్లపై నోరు పారేసుకుంటున్న టీడీపి నేతలు, తాము అధికారంలోకి వస్తే తిరిగి జన్మభూమి కమిటీల అరాచకానికి తెర తీస్తామని చెప్పకనే చెబుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.5 లక్షల మంది వాలంటీర్లపై నోరు పారేసుకోవడం ద్వారా టీడీపి నేతలు రాష్ట్ర వ్యాప్తంగా వారి కుటుంబాల పైనా దాడికి దిగుతున్నారని వాలంటీర్లపై అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ నేతలు తమ వ్యాఖ్యలను కచ్చితంగా వెనక్కి తీసుకోవడంతో పాటు వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మంత్రి రవికుమార్, సీతానగరం మండలం పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, స్థానిక కౌన్సిలర్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పార్వతీపురం శాసనసభ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూ. చ తప్పకుండా ప్రతీ ఒక్కరు పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల అధికారులు ఎంపిడిఓ ఈశ్వర రావు,తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ లు తెలిపారు. మంగళవారం వారు రాజకీయ నాయకులు, పత్రికా విలేఖరులతో సమావేశాన్ని నిర్వహించారు.మే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి 24గంటల పాటు పరిశీలన,పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.వివిధ కమిటీలు కూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల ఆదేశాలు, వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఇస్తున్న అదేశాలు, సూచనలు, సలహాలను పాటిస్తూ మండలంలోని అందరికీ తెలియజేస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని పోలింగు కేంద్రాలను సెక్టోటిరియల్ అధికారులు, రూటు లను రూట్ అధికారులు, నిఘాను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లోని బిఎల్ఓ లకు తగుసూచనలు తెలియజేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు చర్యలు తీసుకోవాలని కోరగా వారు కూడా గ్రామాల్లో విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా మండలంలోని సెక్టోరియల్ అధికారు లుగా నియమించబడిన ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఎంఈఓలు సూరి దేముడు, వెంకట రమణ, ఆర్ అండ్ బి ఏఈ రామ్మోహన్, ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ పవన్, హౌసింగ్ జేఈ జానకీరామ్,ఇరిగేషన్ అధికారులు ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఉన్న బ్యానరులు, గోడమీద రాతలు, వాల్ పేపర్స్, పార్టీల నాయకులు చిత్రాలు కలిగిన కరపత్రాలు ఉంటే పరిశీలించి తొలగించే చర్యలు తీసుకుంటున్నారు .గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు,బి ఎల్ ఓలతో పోలింగు కేంద్రాలను నిరంతరం పరిశీలన చేస్తున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ చిన్నా రావు ఆద్వర్యాన పోలీస్ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. పార్వతీపురం సీఐ రవికుమార్, ఎస్ఐ రాజేష్‌లు గ్రామాలను సందర్శన చేస్తూ శాంతిభద్రతలు గూర్చి వివరిస్తున్నామన్నారు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ నాయకులు, పత్రికా విలేఖరులలు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రకృతివ్యవసాయసాగుతో రైతులకు అధిక దిగుబడులు

విశాలాంధ్ర -పార్వతీపురం: ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖాధికారి రాబర్ట్ పాల్ అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో వ్యవసాయశాఖ, రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతునుండి వినియోగదారునికి నేరుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై ఆయన మాట్లాడారు. రాబర్ట్ పాల్ మాట్లాడుతూ పల్లెలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే వ్యవసాయమే కారణమన్నారు. నేడు రైతులు ప్రకృతివ్యవసాయం చేయదానికి ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి సేద్యం గత కొంత కాలంగా అభివృద్ధి చెందుతోందన్నారు.రసాయన సేద్యంతో నష్టపోయిన రైతులు, ప్రకృతి వ్యవసాయం చేయడంతో అధిక దిగుబడితో పాటు లాభాలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయం అతితక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. గోఆధారిత సహజ ఎరువులు, మిశ్రమాలతో, ప్రకృతిలో సహజంగా దొరికే వనరులతో కషాయాలు, నూనెలు తయారు చేసుకుని, భూసారాన్ని పెంచుకుంటూ, చీడపీడల్ని నివారించుకుంటూ అధిక దిగుబడులతో పాటు పర్యావరణాన్ని కాపాడు కుంటూ వినియోగదారులకు నాణ్యమైన రసాయన రహిత ఆహారాన్ని రైతులు అందిస్తున్నారని వివరించారు. ఈశిభిరంలో రైతులు ఎటువంటి రసాయనాలు ఉపయోగించ కుండా పండించిన బియ్యం, మిల్లెట్స్, బెల్లం, కూరగాయలు మొదలైనవి విక్రయిస్తారన్నారు. వీటిని కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి వివిధ పథకాలు ప్రకటించా యని, వివిధ శాఖల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్య సూత్రాలు, రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఆచరించాల్సిన ముఖ్య విధానాలను అమలులోకి తెచ్చిందని రాబర్ట్ పాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ జిల్లా అధికారి పి. షణ్ముఖరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది,ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులు పాల్గొన్నారు.

28న తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

విశాలాంధ్ర -గరుగుబిల్లి : మండలం పరిధిలోని తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యా త పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వర మరియు శ్రీకోదండరామస్వా మివారి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం ఈనెల 28న చేపట్ట నున్నామని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారా యణ తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దేవస్థానం కార్య నిర్వాహ అధికారి పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో ఈహుండీల లెక్కింపు కార్యక్రమమును చేపట్ట నున్నామన్నారు. భక్తులు మరియు సేవకుల సహకారంతో హుండీలు తెరచి లెక్కించ నున్నామన్నారు. ఈలెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు పంచె, కండువా ధరించి ఉదయం 8 గంటలకు ముందు దేవస్థానం కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఈవో సూర్యనా రాయణ కోరారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించండి

జిల్లా రిటర్నింగ్ అధికారి అభిషేక్

విశాలాంధ్ర -అరకులోయ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సహజవుగా ఎన్నిక జరిగేలా సహకరించాలని అల్లూరి జిల్లా రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్ అన్నారు. అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా రిటర్నింగ్ అధికారి మంగళవారం సమావేశం నిర్వహించారు, మండల తహసీల్దార్ కార్యాలయం జరిగిన సమావేశంలో వివిధ పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు, 2024 మే 13 న జరగబోయే లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు నిమీత్తం వివిధ రాజకీయ పార్టీ నాయకులుతో పోటి చేయు అభ్యర్థులుతో ఎన్నికలో అనుసరించవలసిన విది విధానాలు ఏవిధంగా ఉండాలో ఆయన తెలిపారు, ముఖ్య అతిథులుగా అరకు అసెంబ్లీ ఏన్నికల్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, అల్లూరి జిల్లా (పాడేరు) ఏ ఎస్ పి ఎ జగదీష్ పాల్గొన్నారు, వారు వివిధ రాజకీయ నాయకులకు అత్య అభ్యర్థులకు ఎన్నికల విధివిధానాలపై కొన్ని సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో ప అరకు తహశీల్దార్ సుధాకర్,టీడీపీ నాయకుడు దోన్ను దొర,వైసిపి నాయకుడు మత్య లింగం, బిజెపి నాయకులు, ఏపీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ అరకు నియోజకవర్గం ఇంచార్జి పాచి పెంట శాంతకుమారి తో పాటు పాలు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-గంగవరం... మండలంలోని లక్కొండ గ్రామ సచివాలయంలో రంపచోడవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ట్రైబల్ వెల్ఫేర్) డి సుబ్రహ్మణ్య శాస్త్రి ఓటు హక్కుపై, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి సెల్ ఫోన్ ద్వారా డెమో చూపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెవి రమణ, వీఆర్వోలు రామలక్ష్మి, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిగ్నల్స్‌లేని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ నియోజక వర్గంలో సిగ్నల్స్ లేని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సమాచారం నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి కల్పనకుమారి అన్నారు. మంగళవారం సీతంపేట మండలంలోని సిగ్నల్స్ లేని పలు పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. దాసుగుమడ, పెద్ద తంకిడి, గుజ్జి, పెద్ద పల్లంకి, చిన్న పల్లంకి, బర్న పోలింగ్ కేంద్రాల్లో నెట్ వర్క్ పరిస్థితిని పరిశీలించి, ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని అన్నారు. అదే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట తహసీల్దార్ మహేశ్వరరావు, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి

విశాలాంధ్ర-రంపచోడవరం : పదవ తరగతి పరీక్షలు రాసే బాల బాలికలు మంచి మార్కులతో ఈ సంవత్సరం పాస్ అవ్వాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరంలో ప్రభుత్వ హైస్కూల్, గిరిజన సంక్షేమ శాఖ బాలికల హైస్కూల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ప్రాజెక్ట్ అధికారి ఆక స్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు అయ్యేంతవరకు విద్యార్థులకు త్రాగునీరు అదేవిధంగా పరీక్ష రూముల్లో లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు, విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాసైన ఎడల రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సంబంధిత సబ్జెక్టులు సకాలంలో చదివితే మంచి మార్కులతో పదవ తరగతి పాస్ అవ్వచ్చని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ఏటిడబ్ల్యూఓ రామతులసి తదితరులు పాల్గొన్నారు,

కొబ్బరి సాగుపై కెవికెలో ఆరు రోజుల శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం : కొబ్బరి డెవలెప్మెంట్ బోర్డు, విజయవాడవారి సౌజన్యంతో రస్తాకుంటుబాయి క్రుషీవిజ్ఞాన కేంద్రంలో కొబ్బరి సాగుపై ఆరు రోజులు పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డా.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు.ఈనెల 26 నుంచి 31వరకు శిక్షణలో కొబ్బరిలో యాంత్రికీకరణ, సాగు యాజమాన్యం, భీమా, ఉప ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, స్వయం ఉపాధిపై అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు.ఉత్సాహవంతులైన ఇరవై మంది యువరైతు లు శిక్షణ లో పాల్గొన్నారని తెలిపారు.కెవికె శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర

విశాలాంధ్ర-మక్కువ : మన్యం మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినవి. ఇందులో భాగంగా ఈరోజు జాతర ఆఖరి వారం అనగా 10వ మంగళవారం అనగా తే 26-3-2024 ది న చండీ హెూమం శాస్త్రోక్తంగా జరిగినది. విజయనగరం వాస్తవ్యులు ప్రముఖ ఋత్విక్కులు బ్రహ్మశ్రీ కప్పగంతుల శ్రావణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించిరి. ముందుగా వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవ మూర్తిని సింహాసనం పై వేంచేసిరి. అనంతరం కుంకుమ పూజ, పంచామృతాభిషేకం జరిపించిరి. తదుపరి చండీ హెూమం పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించిరి. మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించిరి. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించిరి. ఈరోజుతో శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములు పదవ మంగళవారంలు సంపూర్ణంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మణ్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి శ్రీ డీ.వీ.వీ. ప్రసాదరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ వి.వి. సూర్యనారాయణ, పోలినాయుడు, శ్రీ పూడి దాలి నాయుడు, వెంకటరమణ వసంతల భాస్కరరావు మరియు ఇతర గ్రామ పెద్దలు సేవకులు పాల్గొనిరి. శ్రీఅమ్మవారి జాతర మహోత్సవములు 10 మంగళవారంలు సంపూర్ణంగా పూర్తయినందుకు, ఘనంగా నిర్వహించుటకు సంపూర్ణ సహకారములు అందించిన వివిధ శాఖల అధికారులకు, రెవెన్యూ , పోలీస్, మెడికల్, ఫైర్, విద్యుత్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మరియు అన్ని శాఖల అధికారులకు , పత్రికా ప్రతినిధులకు, శంబర గ్రామ పెద్దలకు, ప్రజలకు వివిధ గ్రామాల నుండి వచ్చిన సేవకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదములు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపిరి.

జిల్లాలో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్స్ నిర్వహణకు చర్యలు



విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్స్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ తెలిపారు. సమగ్ర శిక్ష పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలో 3 సంవత్సరముల నుండి 18 సంవత్సరములు గల దివ్యాంగులయి చదువుకునే విద్యార్థులు వైకల్యత్వమును నిర్ధారించుటకు గాను నిపుణులు అయిన వైద్యుల పర్యవేక్షణలో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్స్ జిల్లాలోని వివిధ డివిజన్లలో క్రింది తెలిపిన తేదీలలో నిర్వహించబడునని తెలిపారు. మంగళ వారం భవితకేంద్రం, కురుపాం ఎం ఆర్ సి కేంద్రం వద్ద కురుపాం,జియ్యమ్మవలస,గుమ్మలక్ష్మి పురం మండలాలకు కలిపి నిర్వహించబడునని తెలిపారు. ఈనెల27న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్సిపురం, మెయిన్ రోడ్డువద్ద పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి, బలిజిపేట, సీతానగరం, మండలాలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల28న మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ రామకాలనీ సాలూరువద్ద సాలూరు, మక్కువ,పాచిపెంట మండలాలకును, ఈనెల 30న పాలకొండ భవితాకేంద్రం ఎంఆర్సి వద్ద పాలకొండ భామిని సీతంపేట వీరఘట్టం వద్ద నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఆయామండలాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.వైకల్య నిర్ధారణ జరిగిన తర్వాత వారికి తగ్గ ఉపకరణములు అందజేయబడునని తెలిపారు. కావున తల్లిదండ్రులు ఈఅవకాశమును ఉపయోగించు కోవలెనని, క్యాంపుకు హాజరైన పిల్లలకు, వారితల్లిదండ్రులకు ఉచితభోజనం మరియు రవాణాఖర్చులు ఇవ్వబడునని తెలిపారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలోకి రావు

విశాలాంధ్ర-సీతంపేట : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ముందు పంపిణీ చేసిన లబ్ధిదారుల కార్డులు, నిర్మాణ శిలా ఫలకాలు తదితర అంశాలలో ఉన్న ఫోటోలకు, పేర్లకు సంబంధించి ఎటువంటి జోక్యం అవసరం లేదని ఎన్నికల ప్రవర్తనా నియమావళి స్పష్టంగా తెలియజేసిందని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మరియు పాలకొండ రిటర్నింగ్ అధికారి కల్పనా కుమారి తెలిపారు. ఒక దినపత్రికలో మంగళవారం "కోడ్ పట్టదా?" అనే శీర్షికతో ప్రచురించిన వార్తపై రిటర్నింగ్ అధికారి స్పందిస్తూ పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట గ్రామం, భామిని మండలం కోటమానుగూడ గ్రామాలలో రక్షిత నీటి పథకం ట్యాంకులకు పార్టీ జెండాతో పోలి ఉన్న రంగులను ఇంకా తొలగించలేదని, వీరఘట్టం మండలంలోని చిట్టిపుడివలన పంట పొలాల్లో పాతిన సర్వే రాళ్లలో ముఖ్యమంత్రి పేరు కనిపిస్తున్నా వాటిని తొలగించలేదని తెలియజేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రాకముందు జరిగిన కార్యక్రమాలు ఎన్నికల కోడ్ ఉల్లంఘన క్రిందకు రావని తెలియజేస్తూ రక్షిత నీటి పథకం ట్యాంకులకు వేసిన రంగులు, భూ రక్ష సర్వే రాళ్లు ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు ఏర్పాటు జరిగినవని అన్నారు.

పాడేరు నియోజకవర్గం టికెట్ తెదేపాదే...?

- కార్యకర్తలు నిరుత్సాహ పడవద్దు... - మండల అధ్యక్షుడు కిలోపూర్ణచంద్రరావు

విశాలాంధ్ర-చింతపల్లి : తెదేపా, జనసేన బిజెపి కూటమిలో భాగంగా పాడేరు నియోజకవర్గం టికెట్ తెదేపాకే లభిస్తుందని, పార్టీ శ్రేణులు ఎవరు నిరుత్సాహ పడవద్దని తెదేపా మండల అధ్యక్షుడు కిలోపూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమిలో భాగంగా పాడేరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీకి కేటాయించినప్పటికీ ఈ నియోజకవర్గంలో ఆ పార్టీకి పూర్తిస్థాయిలో క్యాడర్ లేకపోవడంతో ఈ స్థానాన్ని నియోజకవర్గంలో బలంగా ఉన్న తెదేపాకు కేటాయించేందుకు అధిష్టానం ఆలోచన చేస్తుందన్నారు. మరో రెండు రోజులలో పాడేరు నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసేందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం తెలుసుకుంటున్నారని, త్వరలోనే తెదేపా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తారని అన్నారు. పార్టీ శ్రేణులెవరు నిరుత్సాహ పడవద్దని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా గ్రామ గ్రామాన తెదేపా అభ్యర్థి విజయం కోసం ప్రచారం నిర్వహించవలసిన బాధ్యత ఉందన్నారు. తెదేపా తోనే మన్యంలోని మారుమూల గిరి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అభ్యర్థిత్వం ఖరారు కాగానే పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లిన కారు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి కాఫీ ప్లాంటేషన్ సమీపంలో మంగళవారం చింతూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఎదురుగా వెళ్తున్న స్విఫ్ట్ కార్‌ని డికొనడంతో అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కార్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి.